తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
22 అక్టోబర్ 2025
పేజీలు : 8



## ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా
# పరిరక్షిద్దాం

- 28 లక్షల రూపాయలతో ఎస్సారెస్పీ కార్యాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడి, ఎస్సారెస్పీ నూతన కార్యాలయ నిర్మాణానికి కృషి చేస్తా
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** ప్రభుత్వ భూములు అన్యకాంతం కాకుండా పరిరక్షించేందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ క్యాంపు కార్యాలయం చుట్టూ 28 లక్షల, 64 వేల రూపాయలతో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన చేశారు. నిర్వహించారు. ఈ,కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానిక సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, తో పాటు కాంగ్రెస్,నేతలు కార్యాలయా అధికారులు ఎమ్మెల్యే విజయ రమణారావుకుఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, దాదాపు 40 సంవత్సరాల క్రితం ఇక్కడ ఎస్సారెస్పీ కార్యాలయం నిర్మాణం జరిగిందని అప్పటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ ముందుచూపు ఆలోచనతో ఎస్సారెస్పీ కాల్వల నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. ఇది అత్యంత పొడవైన డీ86 కెనాల్ అని ఈ కెనాల్ కింద అత్యధిక ఆయకట్టు ఉందని పేర్కొన్నారు. చివరి భూములకు రైతులకు నీరు అందించేందుకు ఈ కెనాల్ ఉపయోగపడుతుందని ఆయకట్టుకు నీరు అందించేందుకు ఎస్సారెస్పీ అధికారుల కార్యాలయం నిర్మాణం జరిగిందని, 40 సంవత్సరాలుగా అభివృద్ధి జరగలేదని ప్రస్తుతం చుట్టు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు కి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో చర్చించి నిధులు మంజూరుకి కృషి చేశానని అవసరమైతే మరిన్ని నిధులు తీసుకువచ్చి నూతన కార్యాలయాన్ని నిర్మాణం చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో కార్యాలయంలో అధునాతన సౌకర్యాలు ఉన్న భవనాలను ఉపయోగపడే విధంగా నిర్మాణం చేపడతామని అన్నారు. సుల్తానాబాద్ మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని స్పష్టం చేశారు. అన్ని కార్యాలయాల మిగతా 6లో

## సిటిజెన్ సర్వేలో అందరూ పాల్గొనాలి
కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్
వార్తా లోపలి పేజీలో

## పేకాట స్థావరంపై దాడి
ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
వార్తా లోపలి పేజీలో

## పోలీస్ అమరవీరులకు నివాళులు



6

## కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



## జనసంద్రంలా మారిన
# జవహర్లాల్ నెహ్రూ స్టేడియం

- అంగరంగ వైభవంగా దసరా.. దీపావళి వేడుకలు..
- హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు.. లక్ష్మణ్ కుమార్.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో దసరా.. దీపావళి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నియోజక వర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ హాజరై ప్రజలతో కలిసి దీపావళి ఆనందాన్ని పంచు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి వర్యులు అడ్లూరి లక్మన్ కుమార్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఐఎన్టియుసి నాయకుడు జనక్ ప్రసాద్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డపల్లి రామచందర్ హాజరయ్యారు. ముం దుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు.ప్రజలను ఆకట్టుకునేలా సినీ రంగ ప్రముఖులు అలీ, శివరెడ్డి, మొగలిరేకులు సాగర్, గీత మాధురి, మృదుల, రచ్చ రవి, రమేష్, బుల్లెట్ భాస్కర్, గౌతమ్ తదితరులు తమ వినోద కార్యక్రమాలతో మిగతా 5లో

## మొన్న భార్య.. నిన్న భర్త..
### 20 రోజుల వ్యవది లో నూతన జంట ఆత్మహత్య
### కలసిరాని దసరా.. దీపావళి..



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21, (జనంసాక్షి)** ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న జంట 20 రోజుల వ్యవధిలోనే ఆత్మహత్య చేసుకున్న సంఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో చూటు చేస్తుంది. దసరా పండుగకి పుట్టింటికి ( బోదసు గంగోత్రి ) వెల్లిన నూతన వధూవరులు రాత్రి భోజనం కార్యక్రమంలో జరిగిన వాగ్వాదం తో మనస్థాపానికి గురై బోధసు గంగోత్రి(22) దసరా తెల్లవారి ( అక్టోబర్ 3న) ఉరేసుకొని చనిపోయింది. కాగా ఈ సంఘటన జరిగి నుండి సంతోష్ ను ఆదిలాబాద్ లోని తన బంధువుల వద్ద ఉంచగా, నెల రోజులు కూడా కాకముందే భర్త అలకుంట సంతోష్ ( వయసు 25) ఈ నెల అక్టోబర్ 21న ( దీపావళి తెల్లవారి) ఉరి వేసుకుని మృతి చెందాడు. అయితే సంతోష్ తన భార్య మృతిని తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడా? మరేదైనా ఇతర కారణమా? తెలియాల్సి ఉంది.

## వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ముత్తారం ఎస్సై రవి కుమార్



**ముత్తారం అక్టోబర్ 20(జనంసాక్షి)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే వాటిని ఉల్లం ఘించిన వారిపై జరిమానా తప్పదని ముత్తారం ఎస్సై రవికుమార్ తెలి పారు.సోమవారం రోజున రహ దారిపై ట్రాఫిక్ నియంత్రణ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లా డుతూద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలని ఆటో,టాటా ఎసి వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువె ళ్ళారాదని తెలిపారు. అంతేకాకుండా సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడప రాదని,వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను,ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు.వాహనాల నెంబర్లు కనిపించకుండా ఉండేందుకు రకరకాల పద్ధతులు కొనసాగిస్తుండటంతో పాటు,వాహనాల నెంబర్లను టాంపరింగ్ చేయడం,కాలం చెల్లిన వాహనాల వలన శబ్ద కాలుష్యానికి కారణమ వుతున్న వాహనాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

### జేసిబితో చెట్లను తొలిగిస్తున్న ముత్తారం ఎస్సై



**ముత్తారం అక్టోబర్ 21(జనంసాక్షి )**ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలోని పెట్రోల్ సమీపంలో మూలమలుపు వద్ద పెరిగిన చెట్లను ముత్తారం ఎస్సై రవికుమార్ జెసిబి సహా యంతో మంగళవారం తొలగించారు.ఈ సంద ర్భంగా ఓడేడ్-గోదావరిఖని ప్రధాన రహదారి మార్గమధ్యలో ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా ఉండేందుకు ప్రమాద గురైయే ప్రాం తాలను గుర్తించి మూల మలుపుల వద్ద అధికంగా పెరిగిన పిచ్చి మొక్కల తోపాటు చెట్లను తొలగించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చలికాలంలో మంచు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో వాహనదారులు జాగ్రత్త వహించాలన్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపలని సూచించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించే కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని.ముత్తారం మండల ప్రాంతంలో ఎక్కడైనా రోడ్డు ఇరువైపులా మూలమాలుపుల వద్ద పిచ్చి మొక్కలతో పెరిగి ఉన్నట్లు అయితే సమాచారం అందిస్తే ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు నివారణ చర్యలు చేపడతామని ఎస్సై రవికుమార్ తెలిపారు..ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన డ్రైవర్లు



**ముత్తారం అక్టోబర్ 20(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన రవికుమార్ ను ముత్తారం మండల త్రాగిణి ఆటో యూనియన్ డ్రైవర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సై ని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలు జరుగకుండా ఉండాలని అన్నారు. అంతేకాకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని వాహనాలు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్, వివాహ ధ్రువ ప్రతాలు కలిగి ఉండాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు .అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు సేవలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




### మేడిపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్

**మేడిపల్లి,అక్టోబర్ 21 (జనంసాక్షి)**:గ్రామ స్థాయిలో భారత ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన,ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన నమోదు కార్యక్ర మంలో భాగంగా ఈరోజు మేడిపల్లి మండల పరిధిలోని పోరుమల్ల గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. అలాగే ఆటల్ పెన్షన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన, జన్ ధన్ ఖాతా,ఆర్బిఐ డిఇఎ ఫండ్ క్లెయిమ్ చేయని డిపాజిట్ ఖాథాల గురించి మరియు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు,లింకులకు ఎవరూ స్పందిం చవద్దని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోవద్దని అలాగే ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు. మేడిపల్లి ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్ ,మహేష్ లు మాట్లాడుతూ సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీకి భారత ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతా లో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవ యవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించి గ్రామం లోని అర్హులైన వారందరికీ బీమా నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లుమహేష్ లు,గ్రామ విఓఏ శ్యామ పర్వీన్ ,బి సి పాయింట్ నీర్వాహకులు నాగరాజు వివోఏలు ,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఏఐటీయూసీ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**రుద్రంగి అక్టోబర్ 21 (జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో హమాలి కార్మిక సంఘ%శీ% లో ఏఐటీయూసీ వేములవాడ లో నిర్వహించే 4 వ జిల్లా మహాసభ 26 న నిర్వహించే కరపత్రం మంగళవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, అధ్యక్షులు అజ్జ వేణు, 2 ఏ. ఎన్.ఏం నాయకురాలు కట్కూరి రాజ ేశ్వరి పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో హమాలీ రంగ కార్మికులు ఇతర రాష్ట్రాల కార్మికులతో తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొం టున్నారని,స్థానిక లేబర్ కాంట్రాక్టర్ లు ఇతర రాష్ట్రల నుండి కార్మికులను తీసుకు వచ్చి స్థానికులకు పని లేకుండా చేస్తున్నా రని,హమాలి కార్మికులకు ఇన్స్యూరెన్స్ చేస్తూ,ప్రమాదభిమా 25లక్షలు ఇవ్వాలని, హెల్త్ కార్డు లు ఇవ్వాలని, ఇ. ఎస్. ఐ, పి.ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, జిల్లా అంతటా ఒకే కూలి నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్ నిర్ణయం చేసి, అమలు చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో చూడాలని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంగ



న్వాడీ,భవన నిర్మాణం, ఎన్. హెచ్. ఎమ్ కాంట్రాక్టు,ఔట్ సోర్సీ%శీ%గ్, దేవస్థానం, పవర్ లూం, బీడీ, సివిల్ సప్లై, మధ్యాహ్నం భోజనం, అటెండర్స్, స్కావెంజర్,ఆటో, రైతులు, రైతు -కూలీలు, ఉపాది హామీ, మిషన్ భగీరథ, మున్సిపల్, గ్రామపం చాయతీ లాంటి అనేక రంగాల కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్నామని అందుకే 26 న జరిగే 4 వ జిల్లా మహాసభ ను అన్నిరంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అల్లూరి గణేష్, ముచర్ల శేఖర్, గుండవేణి జలందర్, గండి గంగాదర్, లావుడ్య లింగం, సద్యాడపు సాయిరెడ్డి, రాగుల మల్లేశం, కోల రాజిరెడ్డి, లావుడ్య సత్యం,గుగులోతు కళ్యాణ్, పోగుల రాజం, దరిపెల్లి భూమయ్య, దాడిశెట్టి బాలయ్య, పొన్నూరి శ్రీను, శెట్టికిషన్, దాడిశెట్టి కిషన్, చేదుపూరి రవి, పోగుల రాజం, లావుడ్య రాజు, గుగులోతు శ్రీను, ఎర్రం చెన్నారెడ్డి, దారావత్ కిషన్, మార్ చిన్నరెడ్డి, మార్ దామోదర్, భూక్యా కిషన్, ఈగ రమేష్, బోయిని రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్లో తరలిస్తున్న వస్తువులేంటి..?



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21(జనంసాక్షి)**రాజన్న ఆలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి కారులో సోమవారం మధ్యాహ్నం బద్ది పోచమ్మ ఆలయంలో అవుట్సోర్సింగ్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి కారులో కొన్ని వస్తువులను పెడుతున్నాడు. అసలు ఆ వస్తువులేంటి,ఏమిటనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వస్తువులు కారులో పెడుతున్న వీడియో దృశ్యలు సోమవారం సాయంత్రం నుండి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రాజన్న ఆలయంలో సూపర్డెంట్గా విధులు నిర్వహిస్తున్న వెంకట ప్రసాద్ (రాజు) ప్రస్తుతం బద్దిపోచమ్మ ఆలయం సూపర్డె ంట్ గా, నాంపల్లి గుట్ట సూపర్డెంట్ గా, అలాగే ముఖ్య విభా గమైన గోదాం సూపర్డెంట్ గా సైతం పనిచేస్తున్నారు .సోమ వారం శృంగేరి పీఠాధిపతి పర్యటన సందర్భంగా ఆలయ సిబ్బం ది ప్రధాన ఆలయం వద్ద విధులు నిర్వహిస్తుండగా బద్ది పోచమ్మ ఆలయంలో అవుట్సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి సూపర్డెంట్ సొంత కార్లో (టిజి 1సి 0841)కొన్ని వస్తువులు పె డుతున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.ఈ విషయంపై ఆలయ ఈవో రమాదేవిని వివరణ కోరగా సోమవారం మధ్యాహ్నం భీమేశ్వర సదన్ లోని సీసీ ఫుటేజ్ పరిశీలన చేసి,ఆలయ గోదాంలో సరుకుల స్టాక్ లిస్టు పరిశీలన చేస్తామన్నారు. ఆల యానికి సంబంధించిన వస్తువులలో హెచ్చు తగ్గులు వస్తే సంబం ధిత అధికారిపై శాఖా పరమైన చర్య తీసుకుంటామన్నారు.

# ఆసియన్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ -2025కు డాక్టర్ దేవి లక్ష్మి నరసయ్య




**గోదావరిఖని, జనంసాక్షి :** 60కి పైగా స్వచ్ఛంద సేవ అవార్డులు అందుకున్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య అవార్డుల అమ్ముల పొదిలో మరో ఉత్తమమైన భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. నిరంతర ప్రజాసేవలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న దేవి లక్ష్మీ నరసయ్య తెలంగాణ స్వేచ్ఛ.. తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్గా గుర్తించి, వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తూ.. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రతి ఏటా హైదరాబాదులో ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ద్వారా ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతుంది... అందులో భాగంగా నవంబర్ 5వ తేదీన డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య కు హైదరాబాదులోజరిగే ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును అందజేయనున్నారు..గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు. మోటివేషన్ క్లాసులు. తన పోలీసు ఉద్యోగం నుంచి వచ్చే జీతం నుంచి ఫ్యాన్లు.. కుర్చీలు.. పుస్తకాలు.. బల్లలు... విద్యా వాలంటీర్లు నియమించడం..యువకులకు స్పోర్ట్స్ డ్రెస్సులు షూలు.ఉచిత శిక్షణ శిబిరాలు. వేసవికాలంలో జేసిఐ ద్వారా చలివేంద్రాలు.. పేదలకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ దుప్పట్లు.సేవా కార్యక్రమాలు చేస్తూ.. 78 సార్లు రక్తదానం చేసి. .రక్తదానాలు . వైద్య శిబిరాలు నిర్వహిస్తూ... పేదవారికి ఉచితంగా బట్టలు. బియ్యము.. ఆపదలో ఉన్న వారికి ఆదుకుంటూ తన వంతుగా సహాయం అందిస్తున్న దేవి లక్ష్మి నరసయ్యను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు డాక్టర్ లయన్ ఆకుల రమేష్ తెలిపారు.

# నిరంతశ్రామికులు శాంతి భద్రత పరిరక్షకులు పోలీసులు



### నాగిరెడ్డిపేటలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 21 జనం సాక్షి...**మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలు వేసి నివాళి అర్పించి సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ..మన సహచరులు ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించారు.వారి త్యాగమే మానకు స్ఫూర్తి.ప్రజల శాంతి భద్రత కాపాడటమే పోలీస్లకు ఉన్న ప్రధాన ధర్మం అని అన్నారు.ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్.ప్రపంచమంతా నిద్రలో ఉంటే శాంతిభద్రతల పరిరక్షణ కాపలా కాస్తుంటారు. ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి,ప్రజల కోసం జీవించి,మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి గౌరవించడం మనందరి బాధ్యతనిర్వ ర్తించడానికి ముందుకు రాబోతున్నవారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకో వడంలోని ప్రధాన ఉద్దేశం.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం.గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం.మనకాళ్లు బయటకు రాకుండా.నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆమహమ్మారి కరోనా కాటుకు బలైనారు.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది.ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమి తమయ్యేది కాదు.ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే.పోలీసులు లేని సమాజాన్ని ఊహించు కోలేం.అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు.ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే.దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు సైనిక జవానులైతే,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది పోలీసులు. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అన్నారు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం,నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం.సమయపాలన లేని విధులుపై అధికారులతో తిట్లు,జనంతో ఛీత్కారాలు..ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు.అనేక సమస్యలు,ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్నది పోలీసులె అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతాలకు అతీతంగా.. ప్రెస్ క్లబ్‌లో దీపావళి సంబరాలు




### బిఅధ్యక్షుడు అబ్దుల్ రహీం...

గంభీరావుపేట అక్టోబర్ 21 (జనం సాక్షి):గంభీరావుపేట మండల కేంద్రంలో హిందువులకు ప్రత్యేక పండగ "దీపావళి"పండగసందర్భంగా గంభీరావుపేట ఐజేయు ప్రెస్క్లబ్ టు అధ్యక్షుడు"అబ్దుల్ రహీం"ఆధ్వర్యంలో సోమవారం రోజు ఘనంగా దీపావళి సంబరాలు ప్రెస్ క్లబ్ లో పురోహితుడు పార్థసారథి రాజు పంతులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు, దీపావళి సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని, అందరూ బాగుండాలని దేవుని కోరుకున్నారు, ఈ సందర్భంగా పార్థసారథి రాజు పంతులు మాట్లాడుతూ,, దీపావళి అంటే చీకటిని వెలుగును నింపడమే దీపావళి పండగ అని, పాత్రికేయుల జీవితాలు మాత్రం ఇంకా చీకటిగానే మిగిలిపోయాయి, చీకటిని వెలుగులోకి తెచ్చి రాయడమే మాత్రికేయుల ఉద్దేశమని, కానీ వారి జీవితాలు వెలుగులోకి రాలేకపోతున్నాయని, ప్రభుత్వం ఆలోచన చేసి పాత్రికేయులను ఆదుకోవాలని పాత్రికేయుల కుటుంబాల్లో దీపావళి సందర్భంగా వారి కుటుంబాల్లో వెలుగులు నిండాలని కోరారు, ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీంతోపాటు, ఉపాధ్యక్షులు బొంగు మల్లేశం, కార్యవర్గ సభ్యులు,పల్లె శ్రీనివాస్, పెరియా రామస్వామి, రమేష్, శంకర్, రాజు పంతులు పాల్గొన్నారు..మండలమంతటా. ఘనంగా దీపావళి సంబరాలు. ..గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు, వర్తక వ్యాపార బాణిజ్య, దుకాణంలో, ప్రతి ఇంటిలో దీపావళి సంబరాలు, కొత్తగా పెళ్లయిన అల్లుళ్ళని పిలుచుకొని దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు..

# తాగునీరు కలుషితం పట్టించుకోని అధికారులు



**ముత్తారం అక్టోబరు 21(జనంసాక్షి):** వాటర్ ట్యాంక్ నుండి నేరుగా పైపులైన్ ద్వారా ఎస్సి కాలానికి వచ్చే మధ్యలో గెట్ వాల్ వద్ద లీకేజీతో తాగునీరు కలుషితమవుతున్నా పట్టించుకునే నాథుడు లేరంటూ ముత్తారం మండల పరిధిలోని పోతారం గ్రామ ఎస్సి కాలనీవాసులు వాపోతున్నారు.గ్రామంలోని వాటర్ ట్యాంక్ గెట్ వాల్ వద్ద మంచినీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరంతా కలుషితమై ఇంటి వద్ద కుళాయిలకు కంపుగా వస్తున్నాయని వాపోతు న్నారు. ఈ విషయమై స్దానిక అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఎస్సి ప్రజలు ఆరోపిస్తున్నారు.గెట్ వాల్ కు మరమ్మతులు చేపట్టాలని కాలానికి మంచినీరు వచ్చే చేయాలని పంచాయతీ కార్యదర్శికి చెప్పి అనేక రోజులు గడుస్తున్న పట్టించ కపోవడంతో నీరు అద్వాన్నంగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా ఉంటే మంచినీరు కనీసం స్నానం చేయడానికి కూడా పనికిరాకుండా ఉన్నాయని రోగాలు వస్తే తమను ఎవరు కాపాడుతారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీ ఉన్న చోట మరమ్మత్తు పనులు చేసి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకొవాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికురాలని పరామర్శించిన కేఐటియుసి నాయకులు



**రుద్రంగి అక్టోబర్ 21 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలోనేరెళ్ల లక్ష్మి గ్రామపంచాయతీ కార్మికురాలిని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు మంగళవారం పరామర్శించడం జరిగింది. గత 3 వారాల క్రితం రుద్రంగి గ్రామంలో పారిశుధ్య వీధినిర్వహణలో భాగంగా పని చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ రివర్స్ రావడంతో ఎడమ కాలు రెండు వేళ్ళు విరిగి, తీవ్ర రక్తశ్రావం కావడం జరిగింది.ఆమెను ఇప్పటి వరకు గ్రామ కార్యదర్శి కానీ, ఎంపీడీవో కానీ బాధ్యత వహించి వైద్య చికిత్సలకు ఎలాంటి సాయం చేయలేదని ఏఐటీయూసీ తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేస్తోం ది. తక్షణమే వైద్య ఖర్చులు ఇస్తూ నేరెళ్ల లక్ష్మి కోలుకునే వరకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేయడమైనది. జీపీ లో ట్రాక్టర్ లకు ఇన్సూరెన్స్ చేస్తూ, కార్మికులకు ఇన్సూరెన్స్ ఉండేలా డిపిఓ చర్యలు తీసుకోవాలి,కనీసవేతనం 26 వేలు ఇవ్వాలి, రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై కార్యదర్శి కి నాయకులు ఫోన్ చేసినా కూడా లిఫ్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# రుద్రంగి కృష్ణవేణిలో ఘనంగా లక్ష్మీ పూజలు




**రుద్రంగి అక్టోబర్ 21(జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి హై స్కూల్లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు,ఉపాధ్యాయుల కలిసి ఘనంగా లక్ష్మీ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు,విద్యార్థి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి లక్ష్మీ పూజ నిర్వహించామని,ప్రతి సంవత్సరం దీపావళి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో లక్ష్మీ పూజ నిర్వహిస్తున్నామన్నారు, పాఠశాల యాజమాన్యం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను సొంత కుటుంబ సభ్యులుగా చూస్తున్నారని వారికి ఉపాధ్యాయుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్,డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి,ఎర్రం గంగ నరసయ్య,పడాల సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయికి

## ఎంపికైన విద్యార్థికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 21 జనం సాక్షి...**మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని కుర్మా అంకిత రాష్ట్రస్థాయి కబడ్డీ అండర్ 19లో ఎంపికైనందున స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ విద్యార్థిని కుర్మా అంకితను శాలువతో సన్మానించారు. అనంతరం విద్యార్థికి 2000 రూపాయలు నగదును అందజేశా రు.ఈ సందర్భంగా ఎస్ఐ .భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింత కష్టపడి ఇలాగే ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నరేందర్,ఇన్చార్జి అధ్యాపకులు రాజశేఖర్ రెడ్డి, పిటి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పిల్లలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొన్న డ్యాన్సర్ వర్షిణి వరుమణి



**రామగుండం, జనంసాక్షి :**దీపావళి పండుగ సందర్భంగా రామగుండం తబితా ఆశ్రమం లో ఉన్న నిస్సహాయ పిల్లలకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో పటాకులు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఆశ్రమం లోని పిల్లలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి దీపావళి పటాకులు కాలుస్తూ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశ్రమం లో ఉన్న పిల్లలకు వివిధ పండుగల పర్వదినాల్లో వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి వారికి తల్లితండ్రుల లేని లోటును భర్తీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆశ్రమం లో ఉన్న పిల్లలు బాగా చదువుకుని మంచి ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గోదావరిఖని కి చెందిన డ్యాన్స్ మాస్టర్ సర్వేష్ తో పాటు డ్యాన్సర్ వర్షిణి కూడా పాల్గొని పిల్లల మధ్య దీపావళి వేడుకలు చేసుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్, ఆశ్రమం నిర్వాహకులు వీరేంద్ర నాయక్ లు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో ప్రజల దాహాన్ని తీర్చిన బిజెపి పార్టీ... కోడె రమేష్




**గంభీరావుపేట అక్టోబర్ 21 (జనం సాక్షి ):**రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరు మోటారు గాంధీ విగ్రహం వద్ద గల జిపి వాటర్ ట్యాంక్ వద్ద బోరు మోటారు బిగించడం జరిగింది. అడగగానే ఎంపీ నిధుల నుండి 2 లక్షల రూ,, కేటాయించి బోర్లను మోటార్ల సామాగ్రిని సాంక్షన్ చేయడమే కాకుండా మండల అభివృద్ధి మరిన్ని నిధులు కేటాయిస్తానని కేంద్ర సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చినందున భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ తరపున మరియు గ్రామస్తులు తరపున ఎంపీ బండి సంజయ్ కుమార్ కి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు గంట అశోక్ నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు నరేష్ స్వామి హనుమాన్లు రాజేష్ స్వామి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టుకు సన్మానం

**ఆర్మూర్,అక్టోబర్ 21(జనంసాక్షి):** తెలంగాణ కేసరి దినపత్రికలో రెండోసారి రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికై అవార్డు పొందిన సాత్ పుతే శ్రీనివాస్ కు నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ కార్యదర్శి తమ్మే వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ మాట్లాడుతూ సీనియర్ రిపోర్టర్ గా ఉన్న శ్రీనివాస్ ప్రజల సమస్యలతో పాటు అక్రమాలు అవినీతి అక్రమాలపై చక్కటి వార్తలు రాశారన్నారు. రాబోయే రోజుల్లో తన కలంతో మరిన్ని ప్రజలకు ఉపయోగపడే సమస్యలపై వార్త కథనాలు రాయాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైనందుకు ప్రెస్ క్లబ్ లోని సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమృతాల శ్రావణ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కోశాధికారి లిక్కి శ్రావణ్, సంయుక్త కార్యదర్శి ముకేష్, సలహాదారులు షికారి శ్రీనివాస్, మహేష్, సభ్యులు ఖోడే మనోహర్,గణేష్ గౌడ్, విన్సెంట్, భారడ్ గణేష్, చరణ్ గౌడ్,రాజేందర్, నితీష్. తదితరులు పాల్గొన్నారు.




## బినామీ రేషన్ డీలర్ బియ్యం మాయంపై తాసిల్దార్‌కు ఫిర్యాదు



**సైదాపూర్ అక్టోబర్ 21 (జనం సాక్షి)** మండలంలోని నూతనంగా ఏర్పాటుఅయినా గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ బియ్యం మాయమైన సంఘటన గ్రామంలో చర్చినివశంగా మారింది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లగూడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ ముత్యాల గౌతం అనే వ్యక్తి హుస్నాబాద్ లో ఓప్రైవేట్ స్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు అతను ఒక ప్రైవేట్ వ్యక్తిని తన బినామీ డీలర్ గా సంజీవ్ నీ నియమించుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నాడు గత నెల నుండి కొంతమంది రేషన్ కార్డు దారులకు రేషన్ బియ్యం ఇవ్వకుండా బినామీ డీలర్ సంజీవ్ తిప్పుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు గ్రామస్తులు అందరం కలిసి బినామి డీలర్నీ నిలదీయడంతో అసలు విషయం బయటపడింది రేషన్ షాప్ లో గ్రామస్తులు స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేయగా సుమారు 18 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్టు స్టాక్ రిజిస్టర్ లో మాత్రం నిల్వ చూపెడుతున్నారని గ్రామస్తులు తెలిపారు అసలు విషయానికి వస్తే రేషన్ షాపులో బియ్యం కనిపించలేదు బియ్యం ఏమయ్యాయిఅని గట్టిగా నిలదీయడంతో బియ్యం స్టాక్ రిజిస్టర్ లో ఉన్నటువంటి నిలువ బియ్యం రేషన్ షాప్ లో బియ్యం లేవని బియ్యం మాయమయ్యాయని ఆలస్యంగా గుర్తించామని బినామి డీలర్ సంజీవ్ గ్రామస్తులకు విషయం చెప్పారు ఇదే విషయమై గ్రామస్తులు అసలు డీలర్ ముత్యాల గౌతంకు సమాచారం ఇవ్వగా ఎలాంటి స్పందన రాకపోవడంతో సదర్ డీలర్ సంబంధిత అధికారులకు ఎలాంటి ఫిర్యాదు చేయక పోవడంపై గ్రామస్తులు డీలర్ వ్యవహారంపై గ్రామస్తులు ఆగ్రహంవ్యక్తం చేశారు ఇంత జరుగుతున్నా బియ్యం మాయం సూత్రధారి డీలర్అని డీలర్ పై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈనెల 16 తారీకున గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు

## అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా కృష్ణ కాంత్ యాదవ్



**గంభీరావుపేట అక్టోబర్ 21( జనం సాక్షి):** అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ను నియమించారు. ఇటీవలే మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులచే మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అఖిలభారత యాదవ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్య క్షుడు బోయిన తిరుపతి యాదవ్ (ఏటి యాదవ్ ) సిరిసిల్ల లో మం డల అధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ను ఏకగ్రీవం చేస్తూ నియామక పత్రం అందించారు. దోమకొండ కృష్ణకాంత్ యాద వ్ నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయకత్వానికి యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య్ర కమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సౌగాని కొమురయ్య యాదవ్ రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ వీరవేణి మల్లేష్ యాదవ్ పెద్ద వేణి వెంకట్ యాదవ్ మాజీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చెవుల మల్లేశం యాదవ్ మండల కోశాధికారి గొడుగు దేవయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు చేకూటి మహేష్ యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సహకారం
## రోడ్డుకు ఇరుపక్కల తుమ్మలు తొలగింపు



**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలం రత్నాపూర్-రాంనగర్ మధ్య ప్రధాన రహదారిలో ఆదివారం తుమ్మలు,పిచ్చి మొక్కలు తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా తుమ్ములు అడ్డంగా ఉన్నాయని పలువురు గ్రామస్తులు మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు దృష్టికి తీసుకొచ్చారు దీంతో బ్లేడు ట్రాక్టర్ తో సింగరేణి నర్సరీ నుండి రాంనగర్ మీదిగా రత్నాపూర్ వరకు సిమెంట్ రోడ్డు ఇరువైపులా ఉన్న తుమ్మలను తొలగించారు. లక్ష్మీ నగర్ ప్లాట్ లో పలు ప్రాంతాలలో తుమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోవ్వూరి సురేష్, భోగ సతీష్, సందేవేన కుమార్, రాజన్న, కట్ట సంతోష్, మెకానిక్ రమేష్,తన్నీరు ప్రదీప్,సూత్రం నరేష్ పాల్గొన్నారు.

## క్షత్రియ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రీసెర్చ్ ఫెలోగా నియామకం

**ఆర్మూర్,అక్టోబర్ 21(జనంసాక్షి):**క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సుధాకర్ మాడవేడిని థాయిలాండ్‌లోని షినావత్ర అంతర్జాతీయ విశ్వవిద్యాలయం హానరరీ రీసెర్చ్ ఫెలోగా మూడు సంవత్సరాలు నియమించడం పట్ల క్షత్రియ కాలేజ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తుంది.ప్రతిష్టాత్మక నియామకం ద్వారా డా.సుధాకర్ ఎస్ఐయు ఫ్యాకల్టీతో ఉమ్మడి పరిశోధన,ప్రచురణ ప్రాజెక్టులలో పాల్గొనడం,పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులను పర్యవేక్షించడం, అంతర్జాతీయ విద్య వేదికలలో పాల్గొంటారుఈ నియామకం కళాశాల విద్యా నైపుణ్యం ,నాణ్యత పట్ల తన నిబద్ధతకు ధృవీకరణగా భావిస్తున్నామని డా.సుధాకర్ మాడవేడిని అభినందిస్తూ క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ అన్నారు.కార్యదర్శి అల్జాపూర్ దేవేంధర్,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస్,సిబ్బంది డా. సుధాకర్ మాడవేడిని అభినందించారు.

## కారు మబ్బుల్లో ఉషోదయం

**నిజాంసాగర్ అక్టోబర్ 21(జనంసాక్షి)** నిజంసాగర్ మండలంలోని మంగళవారం నాడు పలు గ్రామాల్లో వేకువ జామున పొగ మంచుతో ప్రకృతి ని కమ్మేసాయి. పల్లె ప్రకృతి అందాలు మంచు దుప్పట్లో తడిసిపోయి మరింత అందంగా కనువిందు చేశాయి. మండలంలోని మల్లూరు గ్రామంలో ఎటు చూసినా దట్టమైన పొగ మంచుతో కిక్కిరిసిపోయింది. ఉదయం పూట దగ్గరగా ఉన్న వస్తువులు కూడా మంచు మబ్బులతో కనబడకుండా పోయాయి. పొగ మంచు ద్వారా వాహనదారులకు, కొంతమందికి ఇబ్బంది కలిగిన, ప్రకృతి ప్రేమికులు మాత్రం ఆనందం వ్యక్తం చేశారు.

## తుమ్మల చెరువు హై లెవెల్ బ్రిడ్జి పనులను పర్యవేక్షణ చేసిన పి ఆర్ ఈ ఈ లు



**సైదాపూర్ అక్టోబర్ 21 (జనం సాక్షి)** సైదాపూర్ మండలం పెరిక పల్లి గ్రామం నుండి వెన్కేపల్లి రహదారిలో తుమ్మల చెరువు వద్ద మూడు కోట్ల 45 లక్షలతో పనులు ప్రారంభించి మంగళవారం రోజున సంబంధిత అధికారులు అట్టి పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు రాబోవు రోజుల్లో తొందరగా పనులు ముగించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంటాక్ట్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఈఈలు రెహమాన్ భూమేష్ డి ప్రకాష్ శ్రీకాంత్ కాంట్రాక్టర్లు సుదర్శన్ ఏ ఈ లు మజిదు, శ్రీకాంత్ నాయకులు కానుగంటి బుచ్చయ్య పోతరాజు ఈశ్వరయ్య తదితరులు వారి వెంట ఉన్నారు

# జనసంద్రంలా మారిన జవహర్లాల్ నెహ్రూ స్టేడియం

హాజరైన జనాన్ని ఉత్సాహభరితులుగామలిచారు. ఈ వేడుకలు ఎన్టిపిసి, మున్సిపల్ కార్పొరేషన్, సింగరేణి సంస్థల సౌజన్యంతో విజయవంతంగా చేపట్టారు. కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి, ప్రజలకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా స్టేడియం జనసంద్రంలా మారి, అన్ని వయసుల ప్రజలు, మహిళలు, యువత, పిల్లలు భారీగా తరలి వచ్చి దీపావళి వేడుకలను వీక్షించారు. కార్యక్రమంలో ఎన్టిపిసి, సింగరేణి, మున్సిపల్, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వేలాదిగా ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. త్వరలో 1%ఇ% 800 మెగావట్ల థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభం: శ్రీధర్ బాబు..

త్వరలోనే రామగుండంలో 1%ఇ% 800 మెగావట్ల థర్మల్ పవర్ స్టేషన్ ప్రారంభించబోతున్నామని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. 62%ఇ% 2 మెగావట్ల పవర్ స్టేషన్ స్థానంలో కొత్త ప్రాజెక్టును చేపట్టనున్నమని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చొరవతో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని త్వరలోనే నిర్మాణాన్ని చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అయినప్పటి నుంచి రాజ్ ఠాకూర్ ప్రతిసారి ప్రాజెక్టు విషయమై చర్చిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే ఒక మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కళాకారులకు నిలయమైన రామగుండం మ్యూజియం ఏర్పాటు అవసరం ఉందని ఆయన తెలిపారు. త్వరలోనే మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు.



## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో లక్ష్మీ పూజ నిర్వహించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో దీపావళి పండుగ సందర్భంగా బిజెపి నేత మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, లక్ష్మీ పూజ నిర్వహించి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. చెడుపై మంచి, అధర్మం పై ధర్మం, చీకటి తొలగించి వెలుగులు నింపే దీపావళి టపాసులు క్రాకర్స్ తో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, సుల్తానాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, చిట్టవేణి సదయ్య, వలస సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గంగాధర.జనంసాక్షి :** మండల కేంద్రంలోని మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలో మంగళవారం శ్రీ వాసవి అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగాధర తహసిల్దార్ అంబటి రజిత పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య రోజు అన్న ప్రసాద వితరణ కాకుండా పౌర్ణమి రోజున కూడా చేస్తే బాగుంటుందని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టి ఆకలి తీర్చడం మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల అంజి. డాక్టర్ దొంతుల మనోహర్. శ్రీ వాసవి అన్నపూర్ణ సేవ సమితి వ్యవస్థాపకులు నలుమాచు హరికిషన్. రేగురి కరుణాకర్. తంశెట్టి శ్రీనివాస్. మంచాల శ్రీనివాస్. మరియు సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వీణవంక అక్టోబర్ 21(జనం సాక్షి)** వీణవంక మండలంలోని నరసింగాపూర్ గ్రామంలోని వారి నివాసంలో మంగళవారం రోజున ఘనంగా అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి. 39వ జన్మదిన వేడుకలను రాకేష్ రెడ్డి. యువ సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు పోతరవేన సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొమ్మిడి రాకేష్ రెడ్డి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వారికి అభిమానులు శాలువాలతో సత్కరించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాకేష్ రెడ్డి అభిమానులు మాట్లాడుతూ కొమ్మిడి రాకేష్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు మరిన్ని సేవలు మండల ప్రజలకు సేవలు అందించా లని కోరుతూ వారికి జన్మదిన వేడుక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మేకల ఎల్లారెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్,ఎండి ఎజాజ్,ఎండి సోహెల్, ప్రశాంత్ పటేల్, విద్యాసాగర్, పల్లెర్ల కిరణ్,రామకృష్ణ,పర్లపల్లి రమేష్,చొక్కా రావు,మోటం శ్రీనివాస్,గోనెల సమ్మయ్య, పత్తి సమ్మిరెడ్డి, దేవేందర్ రెడ్డి,ఎండి నయీమ్, తోపాటు కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయరమణారావును సన్మానించిన మహిళా కాంగ్రెస్ 9వ వార్డు ఇన్చార్జి,తొర్రికొండ రమాదేవి ప్రభాకర్



**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని ఎస్సారెస్పీ కార్యాలయ ప్రహరి గోడ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు 9వ వార్డు మహిళా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తొర్రి కొండ రమాదేవి ప్రభాకర్ ఘన స్వాగతం పలికి బోకియో అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా తొర్రికొండ రమాదేవి ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గం లోని అన్ని మండలాలకు, మున్సిపల్ లకు, వేలాదికోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం సుల్తానాబాద్ మున్సిపల్ ను, విస్మరించి అభివృద్ధికి ఆమడ దూరంలో పెట్టిందని, కానీ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విజయం సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎక్కడ లేనివిధంగా పెద్దపెల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజులలో సుల్తానాబాద్ మున్సిపల్ ను,ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని తొర్రి కొండ రమాదేవి ప్రభాకర్ తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ అప్పాల తిరుమల తో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### స్వర్గీయ గర్రెపల్లి పురుషోత్తం రావు 31వ వర్ధంతి సందర్భంగా

## గర్రెపల్లి ప్రాథమిక దవాఖానాలో పండ్ల పంపిణీ

**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** స్వర్గీయ గర్రెపల్లి పురుషోత్తం రావు 31వ వర్ధంతిని పురస్కరించుకొని, గర్రెపల్లిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రావు అభిమానులు కన్న కొమురయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బొల్లం లక్ష్మణ్, తాడూరిరవీందర్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ గర్రెపల్లి పురుషోత్తమరావు సేవలు మరువ లేనివని,అందరికీ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. పురుషోత్తమరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.



## మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

- నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు..
- అభినందనలు తెలిపిన పట్టణ ప్రముఖులు,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు



**సుల్తానాబాద్,అక్టోబర్21(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణ నివాసిమేర్గు. సుగుణమ్మ గుండపోటుతో మరణించిన బాధలో ఉండి కూడా, నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మేరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు, అవగాహన కల్పించారు. పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సేకరించి హైదరాబాదుకు తరలించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మేర్గు జ్యోతి యాదగిరి,కూతుర్లు అల్లుండ్లకు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాయిరీమహేందర్, గాంధీనగర్ మాజీకౌన్సిలర్ అనుమాల అరుణ బాబూరావు, బిజెపి జిల్లా నాయకులు సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆమీర్ శెట్టి తిరుపతి, గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.





# శ్రీ మహాశక్తి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

- కన్నుల పండగగా సాగిన లక్ష్మీ కుబేర హెూమం, దీపావళి పూజ కార్యక్రమాలు
- నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించిన నోట్లు భక్తులకు పంపిణీ
- అమ్మవార్ల దర్శనం కోసం అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రాకతో జనసంద్రంగా మారిన శ్రీ మహాశక్తి దేవాలయం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 21(జనంసాక్షి) :** దీపావళి పర్వదినం సందర్భంగా కరీంనగర్లోని మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయానికి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల వారి ఆశీస్సులతో దీపావళి పండగ పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధన త్రయోదశి సందర్భంగా అమ్మవార్లకు నాణాలతో పూజ, పుష్పాభిషేకం, అమ్మవార్లకు మహాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం నిర్వహించారు. నరక చతుర్దశి , దీపావళి సందర్భంగా అమ్మవార్లకు మహాహారతి, లక్ష్మి కుబేర హెూమం, పూర్ణాహుతి చేపట్టారు. ఆయా వేడుకలను తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడంతో ఆలయంలో సందడి వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు అలంకరించిన కరెన్సీ నోట్లు, గాజులు, కుంకుమ, అమ్మవారి ఫోటో దీపావళి – లక్ష్మి కుబేర హెూమం సందర్భంగా పూర్తిస్థాయిలో ఆలయ నిర్వాహకులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులందరికీ అందజేశారు. దీపావళి రోజున శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించడం వల్ల సంపద, శ్రేయస్సు, ఐశ్వర్యం తమకు లభిస్తుందనే అత్యంత విశ్వాసం భక్తులకు ఉండడంతో అమ్మవారికి అలంకరించిన కరెన్సీ నోట్లు మహా ప్రసాదంగా భావించి, సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే దీపావళి పర్వదినం మహెూత్సవ వేడుకల కోసం దేవాలయంలో చేపట్టిన పూల, విద్యుత్ దీపాల అలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యులతో స్థానిక గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూదీపావళి పండుగ చీకటిని తొలగించి వెలుగును ప్రసారం చేసే పర్వదినమని, ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.క్యాంప్ కార్యాలయ ప్రాంగణం దీపాలతో, రంగురంగుల అలంకరణలతో వెలుగుల హరివిలాసంగా మారింది. కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ముస్తాబాద్ మండల ఎస్సై జి గణేష్ అడ్వాన్స్ గా దీపావళి పండుగ మరియు ,పోలీస్ అమరవీరుల సంస్మరణ, సందర్భంగా శుభాకాంక్షలు మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు

## దేవునిపల్లి పోలీసుల అదుపులో పేకాట రాయుళ్లు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనంసాక్షి)** మంగళవారం ఉదయం దేవన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కాకతీయ నగర్ కాలనీ నందు గల ఒక ఇంటిలో లో 8 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా, దేవనపల్లి పోలీస్ వారు రైడ్ చేసి, అట్టి వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పేక ముక్కలు, 97 వేల రూపాయలు మరియు 7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది.

## పేకాట స్థావరంపై దాడి

### ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**నిజంసాగర్ అక్టోబర్ 21 (జనంసాక్షి)** నిజంసాగర్ మండలంలోని నరసింగ్ రావుపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు జూదం ఆడే స్థావరం పై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను 3 మొబైల్ ఫోన్లను 11320 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. మండలంలో పేకాట ఆడినట్లయితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## పోలీస్ అమరవీరులకు నివాళులు



**ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంద ర్భంగా నీవల్ల అర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదు. అమరుల స్ఫూర్తితో పోలీసు ఉద్యోగులు తమ విధి నిర్వహణకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ..విధి నిర్వహణలో ప్రాణాలర్పిం చిన పోలీసు అమరవీరులకు .పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ఘన నివాళులు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నలందలో ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్ష

**ఆర్మూర్, అక్టోబర్ 21 (జనంసాక్షి):** ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని నలంద హైస్కూల్ లో 4వ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకుఈ–అబ్యాస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఐఐటి, ఒలంపి యాడ్ కు సంబంధించిన ఆర్యబట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్ష మంగళవారం నిర్వహించారు.తరగతుల వారిగా ఐదుగురు విద్యార్థుల చొప్పున 60 మంది విద్యార్థులు పరీక్షలు వ్రా శారు. విద్యార్థులకు సైన్స్, ఇంగ్లీష్, మ్యాథ్స్, మెంటల్ ఎబి లిటీ పరీక్షల నిర్వహణ ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో జేఈఈ మెయిన్స్,ఐఐటి అడ్వాన్స్, ఎంసెట్ పరీక్షలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ప్రసాద్,సాగర్ తెలిపారు. ఐఐటి, ఒలంపియాడ్ ఇంచార్జి ఉపాధ్యాయులైన రాజశ్రీ, శ్వేత, శివ,షాకీర్ ఆధ్వ ర్యంలో ఆర్యబట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్షలు నిర్వహించారు.



## పత్తి రైతులు సీసీఐ లో పత్తి అమ్ముకునుటకు గాను స్లాట్ బుకింగ్ తప్పని సరి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనం సాక్షి):** పత్తి రైతులు సీసీఐ లో పత్తి అమ్ము,కునుటకు ముందుగా కిసాన్ ఆప్ తమ సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలి. ముందుగా రైతు నమోదు చేసుకోని, తర్వాత స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. జిల్లాలోని మద్నూర్ లో గల జిన్నింగ్ మిల్లు కృష్ణా నాచురల్ ఫైబర్ జిన్నింగ్ మిల్లును ముందుగా సీసీఐ వారు ఎల్ ఐ లో ఎన్నుకొన్నారు.కావున ముందుగా ఈ జిన్నింగ్ మిల్లు మాత్రమే కనబడుతుంది.రైతులు స్లాట్ బుకింగ్ చేసి ఏ రోజు అనేది తేదీ పైన క్లిక్ చేస్తే ఆమోదం వస్తుంది. ఒక వేళ రైతులు చేసుకొని యెడల ఆ గ్రామం ఏఈఓ ల వద్దకు గానీ, మండల వ్యవసాయ అధికారుల వద్దకు లేదా జిల్లాలోని ని ఏ ఎం సి ఎస్ వద్దకు వెళ్ళిన స్లాట్ బుకింగ్ చేసి ఇస్తారు. దీనికి స్మార్ట్ ఫోన్ ఉండాలి. స్మార్ట్ ఫోన్ లేని యెడల సంబంధిత అధికారులు వద్దకు వెళ్తే రైతులకు ఓటిపి వస్తుంది దానిని రైతులు అధికారులకు చెప్పిన యెడల వారు స్లాట్ బుకింగ్ చేస్తారు. రైతులకు మెసేజ్ రూపంలో ఆమోదం వస్తుంది.స్లాట్ బుకింగ్ లేకుండా సి సి ఐ లో అమ్ముకోవడానికి వీలు లేదు. కావున పత్తి రైతులు సిసిఐ లో అమ్ముకోవడానికి స్లాట్ బుకింగ్ చేసుకోండి. 8% మాత్రమే తేమ ఉండేవిధంగా మంచిగా అరబెట్టుకుని రూ.8110 ఎమ్మెస్ పి ధర పొందగలరని ఈ సందర్బంగా ఆశిష్ సంగ్వాన్, జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా పరిరక్షిద్దాం

అభివృద్ధికి రానున్న మూడు సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపి లక్ష్మి దేవి కటాక్షములు ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్,దామోదర్ రావు, గాజుల రాజమల్లు, పన్నాల రాములు, చిలుక సతీష్, అమీరిశెట్టి రాజలింగం, మార్కెట్ డైరెక్టర్ అప్పాల తిరుమల,పడాల అజయ్ గౌడ్, బిరుదు కృష్ణ, కల్లేపల్లి జానీ, కుమార్ కిషోర్, అమీరిశెట్టి తిరుపతి, పొన్నం చంద్రయ్య గౌడ్, మూల సత్యం గౌడ్, దున్నపోతుల రాజయ్య, మహ్మద్ రఫీక్, చింతల రాజు, గాదాసు రవీందర్, తోర్రి కొండ ప్రభాకర్ రమాదేవి, మోబిన్, మేంగాని శ్రీనివాస్, న్యాతరి దేవేందర్, బొల్లం లక్ష్మణ్, దీకొండ శ్రీనివాస్, డిఇ మధుమతి, ఏఈ స్వాతి, లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎస్సారెస్పీ కార్యాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.